# పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ గెలుపు



మంథని : విజయ చిహ్నం చూపుతున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

- **మంథని నియోజకవర్గం నుంచిదుద్దిళ్ల శ్రీధర్‌బాబు**
- **పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంటవిజయరమణారా**
- **రామగుండం శాసనసభ్యుడిగా రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్**

పెద్దపల్లి, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ)/ గోదావరిఖని: పెద్దపల్లి జిల్లాలోని మూడు శాసన సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మంథని జేఎన్టీయూ కాలేజీలో జరిగిన ఓట్ల లెక్కింపులో మంథని, పెద్దపల్లి, రామగుండం మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చింతకుంట విజయరమణారావు, రాజ్‌ఠాకూర్‌మక్కాన్‌సింగ్ విజయం సాధించారు.

మంథని నియోజకవర్గంలో 288పోలింగ్ కేంద్రాలుగా ఎన్నికలను నిర్వహించగా 14టేబుళ్లకు ఒక రౌండ్ చొప్పున 21రౌండ్లల్లో ఓట్ల లెక్కింపు చేపట్టారు. మంథని నియోజకవర్గంలో 2,36, 442 మంది ఓటర్లు ఉండగా 196639ఓట్లు పోలయ్యాయి. ఇందులో 1004పోస్టల్ బ్యాలెట్లు ఉంగా ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు 579ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు 267ఓట్లు, ఇతర అభ్యర్థులకు 158పోలయ్యాయి. ఇక 21రౌండ్లల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు 103822, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు 72442ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డికి 2987బీజేపీ అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డికి 5779పోలయ్యాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌పై 31380ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీధర్‌బాబుకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, మంథని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమానాయక్ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.

పెద్దపల్లి నియోజకవర్గంలో 2,54,266మంది ఓటర్లుండగా 208388మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 14 పోలింగ్ స్టేషన్లకు ఒక రౌండ్ చొప్పున 21రౌండ్లల్లో కౌంటింగ్ చేపట్టారు. 1820 పోస్టల్ ఓట్లు పోల్‌కాగా కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావుకు 775, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి 341, ఇతరులకు 704 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థికి 118888 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి 63780 ఓట్లు, బీజేపీ అభ్యర్థి దుగ్యాల ప్రదీప్‌కుమార్‌కు 6312 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉషకు 10315 ఓట్లు లభించాయి. దీంతో విజయరమణారావు బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిపై 55, 108 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. గెలుపొందిన విజయరమణారావుకు జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్, పెద్దపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీహెచ్ మధుమోహన్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

రామగుండంలో 2,21,019 ఓటర్లుండగా 259 పోలింగ్ కేంద్రాల్లో 151416ఓట్లు పోలయ్యాయి. 1362 పోస్టల్ బ్యాలెట్లు పోల్‌కాగా ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌కు 623, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు 290ఓట్లు, ఇతరులకు 449 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థికి 92227 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు 35433ఓట్లు లభించగా బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణికి 12966ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి నరేశ్‌కు 853, స్వతంత్ర్య అభ్యర్థి సోమారపు సత్యనారాయణకు 4048 ఓట్లులభించాయి. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి చందర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ 56794ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. రాజ్‌ఠాకూర్‌కు జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్, రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జల్ద అరుణశ్రీ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

**శ్రీధర్‌బాబు విజయోత్సవ ర్యాలీ**

మంథని, డిసెంబరు 3: మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భారీ మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మంథనిలో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీధర్‌బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పటాకలు కాల్చుతూ శ్రీధర్‌బాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ తీశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కొనసాగింది.

**పెద్దపల్లిలో సంబురాలు...**

పెద్దపల్లి, డిసెంబర్ 3 : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చారు. విజయ రమణారావుకు పెద్దపల్లి బస్టాండ్ వద్ద స్వాగతం పలికి, పుష్ప గుచ్ఛాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలో విజయోత్సవ ర్యాలీ తీశారు. విజయరమణారావు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

**పాలకుర్తిలో**

పాలకుర్తి, డిసెంబర్3: రామగుండం ఎమ్మెల్యేగా ఎంఎస్ రాజ్‌ఠాకూర్ విజయం సాధించడంపై మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద సంబురాలు జరిపారు. మంథనిలో శ్రీధర్‌బాబు ఎమ్మెల్యేగా విజయం సాధించడంపై కన్నాల, రాణాపూర్‌లో సంబరాలు చేసుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో పటాకలు కాల్చి విజయోత్సవాలు జరిపారు. కార్యక్రమంలో కన్నాల సింగిల్‌విండో చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి, నాయకులు పర్శవేణి శ్రీనివాస్, గంగాధర రమేశ్, పాతరవీందర్, కన్నం సంపత్, గద్దల మహేందర్, తువ్వ సతీశ్ యాదవ్, డిష్ నగేశ్, నగునూరి రమేశ్, దాడి మహేశ్, వాసుదేవరావు, శిలగానిరాజేశం, బొదాసు శంకర్, కిరణ్‌కుమార్, తువ్వ నర్సయ్య, రవిరాజు పాల్గొన్నారు.



పెద్దపల్లి : సంబురాల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన చింతకుంట విజయరమణారావు



గోదావరిఖని: విజయోత్సవ ర్యాలీలో మాట్లాడతున్న ఎమ్మెల్యేగా ఎన్నికైన మక్కాన్‌సింగ్

# రామన్న వెంటే..

## సిరిసిల్ల ప్రజలు

### ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుపు



బద్దెనపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఓట్లను లెక్కిస్తున్న ఎన్నికల పరిశీలకులు, అధికారులు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠకు తెరపడింది. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో సిరిసిల్ల అభ్యర్థిగా కేటీఆర్ విజయకేతనం ఎగురవేశారు. అభివృద్ధి ప్రదాత రామన్న వెన్నంటే ఉంటామంటూ సిరిసిల్ల ప్రజలు మరోసారి రుజువు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినప్పటికీ, కేటీఆర్‌ను తమ ఎమ్మెల్యేగా గెలిపించుకొని కృతజ్ఞతను చాటారు. 2009 నుంచి వరుసగా సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన ఆయనకే, ఐదోసారి నియోజకవర్గ ప్రజలు పట్టంకట్టారు. నేతన్నల బతుకు చిత్రాన్ని మార్చినందుకు నేత కుటుంబాలు సైతం రామన్నకే జై కొట్టారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ విజయం సాధించారు. రెండో స్థానంలో కాంగ్రెస్, బీజేపీకి మూడో స్థానం లభించింది. ఆదివారం తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహంలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహించారు.

**ప్రతి రౌండ్‌లోనూ రామన్నకే మెజార్టీ**

సిరిసిల్ల నియోజకవర్గంలో మొత్తం 14టేబుళ్లు, 21 రౌండ్లు లెక్కించారు. ప్రతి రౌండ్‌లో కేటీఆర్‌కు ఓటర్లు మెజార్టీ ఇచ్చారు. కేటీఆర్‌కు 88,761 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డికి 58,916, బీజేపీ అభ్యర్థి రాణీరుద్రమరెడ్డికి 29,710ఓట్లు వచ్చాయి. 29,687ఓట్ల మెజార్టీతో రామన్న గెలుపొందారు. మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్ 3,206, కాంగ్రెస్ 3,002, బీజేపీ 449, 2వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,547, కాంగ్రెస్ 2,190, బీజేపీ 1,285, 3వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,446, కాంగ్రెస్ 2,3 86, బీజేపీ 1,029, 4వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,026, కాంగ్రెస్ 2,898, బీజేపీ 847, 5వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4105, కాంగ్రెస్ 2,525, బీజేపీ 1149, 6వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,861, కాంగ్రెస్ 2,666, బీజేపీ 791, 7వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,457. కాంగ్రెస్ 3,020, బీజేపీ 736, 8వ రౌండ్‌లో బీఆర్ఎస్ 5,382, కాంగ్రెస్ 2,877, బీజేపీ 1,211, 9వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,765, కాంగ్రెస్ 2,061, బీజేపీ 857, 10వ రౌండ్‌లో 6,216, కాంగ్రెస్ 2,081, బీజేపీ 1,204, 11వ రౌండ్ బీఆర్ఎస్ 6,076, కాంగ్రెస్ 2,308, బీజేపీ 1,149, 12వ రౌండ్‌లో బీఆర్ఎస్ 6,526, కాంగ్రెస్ 2,303, బీజేపీ 1,003, 13వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,388, కాంగ్రెస్ 2,665, బీజేపీ 656, 14వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,455, కాంగ్రెస్ 3,281, బీజేపీ 552, 15వ రౌండ్‌లో 4,315, కాంగ్రెస్ 3,588, బీజేపీ 720, 16వ రౌండ్‌లో బీఆర్ఎస్ 3,558, కాంగ్రెస్ 3,944, బీజేపీ 932, 17వ రౌండ్‌లో 4,522, కాంగ్రెస్ 3,500, బీజేపీ 1,089, 18వ రౌండ్‌లో 3,574, కాంగ్రెస్ 4,124, బీజేపీ 913, 19వ రౌండ్‌లో బీఆర్ఎస్ 4,072, కాంగ్రెస్ 3,385, బీజేపీ 954, 20వ రౌండ్ బీఆర్ఎస్ 3,964, కాంగ్రెస్ 3,595, బీజేపీ 493, 21వ రౌండ్‌లో బీఆర్ఎస్ 1,300, కాంగ్రెస్ 1,517, బీజేపీ 165 ఓట్లు వచ్చాయి.

### కేటీఆర్ గెలుపుపై సంబురాలు

సిరిసిల్ల శాసన సభ్యుడిగా కేటీఆర్ ఎన్నిక కాగా, ఆయన తరపున పార్టీ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపా ణి, చీటి నర్సింగరావు, మండల శాఖ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, కుంబాల మల్లారెడ్డికి రిటర్నింగ్ అధికారి ఆనంద్‌కుమార్ కౌంటింగ్ హాల్‌లో ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఐదోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కేటీఆర్ గెలుపొందడంపై పార్టీ కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, చీటి నర్సింగరావు ఆధ్వర్యంలో నేతలు అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, తంగళ్లపల్లి మండలాల్లో నాయకులు సంబురాల్లో పాల్గొన్నారు.